Andhra Jyothy        Dt- 24/01/18

### మెట్రో ప్రయాణికులకు

# మెరుగైన రవాణా వ్యవస్థ

- స్టేషన్ల నుంచి ఫీడర్ బస్సులు పెంచాలి
- ఈ ఏడాదిలోనే మొదటి దశ పూర్తి
- మూడు మార్గాల్లో రెండో దశ

వివరాలు 15

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్

# మెట్రో స్టేషన్ల నుంచి ఫీడర్ బస్సులు పెంచాలి..

మెట్రో లైట్స్

హైదరాబాద్ సిటీ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): 'మెట్రో ప్రయాణికులు చివరి గమ్య స్థానం చేరే వరకు మెరుగైన ప్రజా రవాణా వ్యవస్థను అందించాలి. 30 కి.మీ మార్గంలో తిరుగుతున్న మెట్రో రైలు ప్రయాణికుల అభిప్రాయాలను సేకరించి, అవసరమైన ఏర్పాట్లు చేయాలి. ఇందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలి.' అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ ఎస్పీ సింగ్ పేర్కొన్నారు. మంగళవారం సచివాలయంలో హైదరాబాద్ మెట్రో రైలు ఎండీతోపాటు జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, ఆర్టీసీ, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేకంగా సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ మెట్రోలో ప్రయాణికులు చివరి గమ్య స్థానం చేసే వరకు అవసరమైన ఫీడర్ బస్సులను మెట్రో స్టేషన్ల నుంచి నడపాలని సూచించారు. ప్రస్తుతం నడుపుతున్న బస్సులు ఏ విధంగా ఉన్నాయోనని ప్రయాణికుల నుంచి అభిప్రాయాలను సేకరించి, వారి అవసరాలకు అనుగుణంగా ఫీడర్ బస్సులు ఏర్పాటు చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా కాలుష్య రహితంగా ఉండే ఎలక్ట్రికల్ వాహనాలను నడిపేందుకు ప్రాధాన్యమివ్వాలన్నారు. మెట్రో మొదటి దశను ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికీ ఇంకా మిగిలి ఉన్న పనులను యుద్ధప్రాతిపది

జేబీఎస్-ఎంజీబీఎస్ 9 కి.మీ మార్గాన్ని నవంబర్ కల్లా పూర్తి చేసి మొత్తం 66 కి.మీ మేర మెట్రో రైళ్లు పరుగులు పెడతాయన్నారు.

## రెండవ దశ కోసం సర్వే చేయాలి..

మెట్రో రైలు రెండో దశ పనులు వెంటనే ప్రారంభించాలని మెట్రో ఎండీని సీఎస్ ఆదేశించారు. సీఎం కేసీఆర్ సూచనలకు అనుగుణంగా మొదటి దశతో అనుసంధానిస్తూ ప్రతిపాదించిన మార్గాల్లో భూముల కోసం సర్వేలు చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సమగ్ర ప్రాజెక్టు నివేదికను రూపొందించాలన్నారు. రెండో దశ మెట్రో కోసం జీహెచ్ఎంసీ, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్‌లతోపాటు ఇతర ప్రభుత్వ శాఖలు సహకరించాలన్నారు. అదేవిధంగా ఎల్ అండ్ టీ మెట్రో రైలు, జీఎంఆర్ ప్రతినిధులు సైతం పూర్తి స్థాయిలో సహకరించి రెండో దశను వేగంగా ప్రారంభించేందుకు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ ఆదేశించారు.

## మూడు మార్గాల్లో రెండో దశ..

మెట్రో రెండో దశను మూడు మార్గాల్లో విస్తరించాలని నిర్ణయించారు. ఇందులో ప్రధానంగా బీహెచ్ఇఎల్-లక్డీకాపూల్ కారిడార్ ను చేపట్టనున్నారు. ఈ మార్గంలో 22 మెట్రో స్టేషన్‌లను నిర్మించేందుకు అవసరమైన స్థలాలను, పార్కింగ్ ప్రదేశాలను గుర్తించనున్నారు. బీహెచ్ఇఎ



అధికారులతో సమీక్షిస్తున్న సీఎస్ ఎస్పీ సింగ్

బౌలి జంక్షన్, సైబరాబాద్ సీపీ ఆఫీస్, బయోడైవర్సిటీ పార్కు, ఖాజాగూడ జంక్షన్, హెచ్.ఎస్. దర్గా (రాయిదుర్గం), షేక్‌పేట, బృందావన్ కాలనీ, సాలార్ జంగ్ కాలనీ, రేతిబౌలి జంక్షన్, మెహిదీపట్నం,ఎన్ఎండీసీ, మాసబ్ ట్యాంక్, లక్డీకాపూల్‌లో స్థలాలను గుర్తించనున్నారు.

## 60 ఎకరాలు అవసరం..

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం వరకు మెట్రో రైలు పొడిగించేందుకు మార్గాన్ని నిర్ణయించారు. ఇందుకోసం 60 ఎకరాలను మెట్రో డిపోకు అవసరం ఉంటుందని, ఆ

మెట్రో స్టేషన్ ఉండేలా మొత్తం 5 మెట్రో స్టేషన్‌లను నిర్మించనున్నారు. వీటిని రాయిదుర్గం గచ్చిబౌలి, టీఎస్.పోలీస్ అకాడమీ,రాజేంద్రనగర్,శంషాబాద్, ఆర్‌జీఐఏ (రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం టర్మినల్ వరకు) ప్రాంతాల్లో నిర్మించాలని ప్రతిపాదించారు.

## 5 కి.మీ. మార్గం పొడిగింపు..

ప్రస్తుతం ఉప్పల్ మెట్రో డిపో వద్ద ఉన్న నాగోల్ మెట్రో స్టేషన్ నుంచి ఎల్‌బీనగర్ వరకు సుమారు 5 కి.మీ మేర మెట్రో మార్గాన్ని పొడిగించనున్నారు. ఇందుకోసం ఎకరం నుంచి రెండె